క్లుప్తంగా

షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడిగా నాగేష్



నూతనంగా ఎంపికైన పాలకవర్గం సభ్యులు

శంకర్‌పల్లి: జనవాద షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడిగా నాగేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నగరంలోని లోయర్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ భవన్‌లో బుధవారం రాష్ట్ర అధ్యుడు సుదర్శన్ బాబు, జిల్లా అధ్యక్షుడు శివశంకర్ సమక్షంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, ఉపాధ్యక్షుడిగా రాజు, ప్రవీణ్, అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీలుగా శ్రీనివాస్, భూపాల్, అరుణ్‌లు ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యుడు నాగేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పగించినందు ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న విశాల

కేశంపేట: నీటిని పొదుపుగా వాడుకోవాలని స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని విశాల శ్రావణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేసవి కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. నీటి వృథాను అరికట్టాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, సాజిద్, రాములు, లక్ష్మీనారాయణ, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో ప్రశాంతత

వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరప్ప



ఈశ్వరప్పను సన్మానిస్తున్న లింగబలిజలు

నందిగామ: సమాజంలోని ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరప్ప అన్నారు. మండల పరిధిలోని వెంకమ్మగూడలో మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెంకమ్మగూడలో వెలసిన మల్లికార్జున స్వామి దేవాలయానికి ఎంతో చరిత్ర ఉందని, గత కొన్నేళ్లుగా ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం అనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం ఆలయంలో నిర్మిస్తున్న వసతి గృహాలను పరిశీలించి తన వంతు ఆర్థిక సహాయంగా రూ.50 వేల నగదును నిర్వాహకులకు అందజేశారు. అనంతరం ఈశ్వరప్పను సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖరప్ప, సోమన్న, బుచ్చిలింగం, వీరేష్‌పంతులు, లింగం, రాజేష్, ప్రభులింగం,విశ్వనాథం,ఈశ్వరప్ప, శివనాథం,జగదాంబ,శివరాజు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి నివాళి

కేశంపేట: మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య మృతి చెండడంతో పలువురు నాయకులు బుధవారం ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో బుధవారం మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య ఇంటి వద్ద ఆయన మృతదేహాన్ని సందర్శించిన ఎంపీపీ రవీందర్‌యాదవ్, స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల శ్రావణ్‌రెడ్డి, సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌లు నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సుందరయ్య, మహిపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, నర్సింలు, టైలర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాతకు ఘన నివాళి

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు బుధవారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజక వర్గంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు పని చేసిన సంఘసంస్కర్త అన్నారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. దేశ ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా దేశంలో ప్రజాస్వామ్య నిర్మాణానికి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



మొయినాబాద్ రూరల్: బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



షాద్‌నగర్: జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



కేశంపేట: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ



నందిగామ: విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



షాబాద్: విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న ఎంపీటీసీ, నేతలు

దశలవారీగా గ్రామాల అభివృద్ధి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్: నియోజకవర్గంలోని డఅన్ని గ్రామాల్లో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. మండంలోని అప్పోజీగూడలో సీడీఎఫ్ నిధులు రూ.25 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తిగా అయ్యాయని, మిగిలిన గ్రామాల్లో కూడా త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రం, జెడ్పీటీసీ శ్రీకాంత్, వైస్ ఎంపీపీ మమత, సర్పంచ్ రాజు, నాయకులు జయవంత్, నరేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలె యాదయ్య.

మొయినాబాద్‌రూరల్: విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పదవ తరగతి పరీక్షా పేపర్ లీకేజీలకు కుట్ర చేశారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్నారనే భావనతో కాషాయం పార్టీ నీచ సంస్కృతికి బండి సంజయ్ వడిగట్టారని సూచించారు. పదవ తరగతి పేపర్ లీకేజీ చేసిన నిందితుడు బీజేపీ చీఫ్ బండి సంజయ్ కన్నునన్నల్లో పేపర్ లీకేజీ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి బండి సంజయ్ ఎన్ని డ్రామాలు చేసిన తగిన గుణపాఠం చెప్పడానికి బీఆర్‌ఎస్ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రాష్ట్ర యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు రవియాదవ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మోర శ్రీనివాస్, మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జీవంతు, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివసేనారెడ్డిని విడుదల చేయండి



యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

చేవెళ్ల: విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే విధంగా పేపర్‌లీక్‌ల వ్యవహారం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం చేతకాని తనం వల్లే ఇలా జరుగుతుందని యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని నిరసిస్తూ చేవెళ్లలో యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పోలీసులు దీనిని అడ్డుకొని నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ యూత్ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేపర్ లీక్‌ల ప్రభుత్వమని విద్యాశాఖ మంత్రి ఇలాకాలో మొదట పేపర్ లీక్ కావడం విడ్డూరంగా ఉందన్నారు. పేపర్‌లీక్‌లపై ప్రశ్నించే వారిని ప్రభుత్వం నోరు నొక్కుతుందన్నారు. శివసేనారెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని తెలిపారు. ఈ ధర్నాలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బి. శ్రీనివాస్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సుశాంత్ ,తిరుపతి, మండల కార్యదర్శి దామోదర్, ఉపాధ్యక్షుడు జైన్‌రామ్‌రెడ్డి, యాదగిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాష్ట్రం ఆదర్శం

ఎమ్మెల్యే కాలె యాదయ్య



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మొయినాబాద్‌రూరల్: తెలంగాణ దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి, ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే కాలెయాదయ్య అన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ పరిధిలోని పి.వి.కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్‌లో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధిలో సీఎం కేసీఆర్ మార్క్ పాలన నిలిచిపోతోందని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎంతో అభివృద్ధి జరిగాయని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధిలో భాగంగా పచ్చదనం, పరిశుభ్రతలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుందని తెలిపారు. మొయినాబాద్ మండలంలో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళన సభల మూడు సెక్టార్లుగా నిర్వహించి పూర్తి చేయడం మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే కాలె యాదయ్య అభినందించారు. కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నాగేందర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షురాలు మంజులరవియాదవ్, ఎంపీపీ నక్షత్రంజీవంతు, జెడ్పీటీసీ శ్రీకాంత్, రవియాదవ్, వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

షాబాద్: ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముద్దెంగూడ గ్రామంలో గత వారం రోజులుగా వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ నిరుపేదలు కావడంతో ప్రతి కుటుంబానికి రూ. 5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో తమ కుటుంబాలు ఇబ్బందులు పడతాయని ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. క్షణికావేశంతో మృతి చెందిన యాదయ్య, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భూపతి సిద్దయ్య, అనారోగ్య పరిస్థితుల వల్ల మృతి చెందిన యాదమ్మ, శ్రీరామ్ సత్తయ్య తదితర కుటుంబాల సభ్యులను ఓదార్చి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, గ్రామ సర్పంచ్ జయమ్మ, సుదర్శన్, మాజీ సర్పంచ్ భూపతి రాజు, శేఖర్, లింగం, సురేష్, రాందేవ్‌యాదవ్, శంకర్, తదితరులున్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న అవినాశ్‌రెడ్డి

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంకర్

కొందుర్గు: ప్రజలు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్, తుమ్మలపల్లి, లచ్చంపేట గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శంకర్ మాట్లాడుతూ.. పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా లక్ష్మీదేవునిపల్లి ప్రాజెక్టు నిర్మిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం సర్వే కూడా చేయలేదన్నారు. అలాగే, నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ, రుణమాఫీ, వంటి తదితర హామీలను అమలు చేయడంలో విఫలం చెందారు. ప్రభుత్వం తమ ఖజానాను నింపుకొనేందుకు అడ్డగోలుగా వాహనాలకు చలానాలు విధిస్తున్నారని ఆరోపించారు. పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే రైతులు, సామాన్యులకు ట్రాఫిక్ పోలీసులు ఇష్టారాజ్యంగా చలాన్లు వేయడం సరికాదని అన్నారు. ప్రజల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హాత్‌సే హాత్ యాత్రలో శంకర్, నాయకులు

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, ఎంపీపీ ప్రశాంతిరెడ్డి

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన దేవునిగడ్డ గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠమహోత్సవం వైభవంగా జరిగింది. పూజల కార్యక్రమాల్లో భాగంగా కలశస్థాపన, అభిషేక హోమం నిర్వహించారు. జై భజరంగ్‌బలి, హనుమాన్‌కీ జై స్మరణతో దేవునిగడ్డ గ్రామం మార్మోగింది. స్థానిక యువకులు, మహిళలతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నుంచి ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి హోమం, పుణ్యావాచనం, సామూహిక హోమాలు జరిగాయి. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బండ స్వర్ణలత , బీఆర్‌ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సతీష్‌యాదవ్, రమేష్, కృష్ణ, మల్లేష్, మహేందర్‌రెడ్డి, నర్సింహులు తదితరులున్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

నర్సింగ్‌హోం సిబ్బందికి సరైన వేతనాలు ఇవ్వండి

ప్రైవేట్ నర్సింగ్ హోం సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బాబు మియా

షాద్‌నగర్: ప్రైవేట్ నర్సింగ్ హోంలో పని చేస్తున్న సిబ్బందికి యాజమాన్యం సరైన వేతనాలు చెల్లించాలని నర్సింగ్‌హోం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బాబు మియా అన్నారు. బుధవారం పట్టణంలోని నాగులపల్లి రోడ్డులోని ధన్వంతరీ సంఘం భవనంలో నర్సింగ్‌హోం వర్కర్స్ యూనియన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబుమియా మాట్లాడుతూ..ప్రైవేట్ ఆస్పత్రిల్లో పని చేస్తున్న సిబ్బందికి యాజమాన్యం ఐడీ కార్డులు ఇవ్వాలని, రిజిస్టర్‌లో సంతకాలు చేయించాలని, ఆరు గంటల డ్యూటీ, నెలకు నాలుగు వారాంతపు సెలవులు, సంవత్సరానికి 15 రోజులు సెలవులు ఇవ్వాలన్నారు. సిబ్బందికి అరకొర జీతాలు ఇస్తుండంతో వారు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశనంటుతున్నాయని, ధరల పెరుగుదలకు అనుగుణంగా సిబ్బందికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సిబ్బందికి ఉద్యోగ భద్రత, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు సంతోష్, లింగంనాయుడు, పంతులు జగన్, గిరి, మంజుల, అస్మ, హరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాబుమియా

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కొందుర్గు: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆగిర్యాల నుంచి వెంకిర్యాల గ్రామ వరకు రూ.2.50కోట్లతో రీ బీటీ నిర్మాణ పనులకు, జిల్లేడు చౌదరిగూడ మండలం కేంద్రంలో రూ.15లక్షలతో నిర్మిస్తున్న ముదిరాజ్ కమ్యూనిటీ భవనం, చేగిరెడ్డి ఘనపూర్ గ్రామంలో రూ.15లక్షలతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ భవనం, వీరన్నపేటలో రూ.5లక్షలతో నిర్మిస్తున్న మైనార్టీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా, కమ్యూనిటీ భవనాల నిర్మాణం వంటి తదితర అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. నిరుపేదలను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపడుతుందని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పల్లెలు మరింత అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ యాదమ్మ, జెడ్పీటీసీ స్వరూప, సయ్యద్ హఫీజ్, రాములు, జబ్బార్, గోపాల్‌రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ఆందోళనలు .. అరెస్టులు



శంకర్‌పల్లి: .బీజేపీ నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

టెన్త్ హిందీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బుధవారం ఆ పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు కార్యకర్తలు, సీఎం కేసీఆర్, ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వం కక్షసాధింపునకు పాల్పడుతుందని పలువురు ఆరోపించారు. వెంటనే సంజయ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



షాద్‌నగర్: ధర్నా చేస్తున్న బీజేపీ నేతలు



మొయినాబాద్: ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



కొందుర్గు: బీఆర్‌ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నేతలు



చేవెళ్ల: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న శ్రేణులు



కొత్తూరు: పోలీస్‌స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు